## ఎస్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.22-08-2024.

**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నందు హుండీల లెక్కింపు సందర్భంలో డబ్బులు దొంగిలించిన కేసులో నిందితులకు జైలు శిక్ష మరియు జరిమానా విధించిన న్యాయస్థానం .**

ఎస్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధి లోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో నమోదైన క్రైం.నెంబర్ 184/2019 సెక్షన్ 381, 411 IPC కేసులో నిందితులైన విజయవాడ మల్లిఖార్జున పేటకు చెందిన చుక్కాకుల సింహాచలం (56 సం.), అతని భార్య చుక్కాకుల దుర్గ (49 సం.), వించిపేటకు చెందిన తుపాకుల దుర్గారావు (43 సం.) మరియు మల్లిఖార్జున పేటకు చెందిన చీపల్లి రమణ (41సం) అను వారిపై నేరం ఋజువైనందున ది.22.08.2024 వ తేదీన గౌరవనీయులైన చీఫ్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ శ్రీ ఎస్.రాజ శేఖర్ గారు నిందితులలో సింహాచలం దుర్గ లకు మూడు సంవత్సరాల జైలు 2000/- చొప్పున జరిమాన మిగిలిన ఇద్దరికి రెండు సంవత్సరాల జైలు 1000/- చొప్పున జరిమాన విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేస్ కు సంబంధించి ది.04.06.2019 తేదిన ఉదయం శ్రీ దుర్గమల్లేశ్వర స్వామి వార్ల హుండీలు లెక్కింపు సందర్భంగా హుండీల నుండి కానుకలను సంచులలోకి మార్చు దేవస్థాన సిబ్బంది అయిన చుక్కాకుల సింహాచలం హుండీ లోని నగదును దొంగిలించి అతని భార్య అయిన దుర్గకు ఇచ్చే క్రమంలో అక్కడ విధులలో ఉన్న పోలీస్ సిబ్బంది పట్టుకున్నట్లు, సదరు ఘటనపై విచారించి తాగు చర్యలు తీసుకోవాలని ఇచ్చిన రిపోర్ట్ పై వన్ టౌన్ పోలీస్ వారు క్రైం.నెంబర్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినారు.

సదరు సంఘటనపై దర్యాప్తు చేసి చుక్కాకుల సింహాచలం అతని భార్య దుర్గ లతోపాటు ఈ కేసులో సంబంధం ఉన్న అతని మిత్రుడైన దుర్గారావు సింహాచలం మరదలు రమణలను ది.04.06.2019 తేదిన అప్పటి వన్ టౌన్ సిట్ ఇన్స్పెక్టర్ వి.వెంకటేశ్వరవు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపెట్టడం జరిగింది. తదుపరి దర్యాప్తును పూర్తి చేసి చార్జ్ షీట్ వేయడం జరిగింది.

విచారణ అనంతరం పైన తెలిపిన కేసులో నిందితులైన విజయవాడ మల్లిఖార్జున పేటకు చెందిన చుక్కాకుల సింహాచలం (56 సం.), అతని భార్య చుక్కాకుల దుర్గ (49 సం.), వించిపేటకు చెందిన తుపాకుల దుర్గారావు (43 సం.) మరియు మల్లిఖార్జున పేటకు చెందిన చీపల్లి రమణ (41సం) అను వారిపై నేరం ఋజువైనందున ది.22.08.2024 వ తేదీన గౌరవనీయులైన చీఫ్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ శ్రీ ఎస్.రాజ శేఖర్ గారు నిందితులలో సింహాచలం దుర్గ లకు మూడు సంవత్సరాల జైలు 2000/- చొప్పున జరిమాన మిగిలిన ఇద్దరికి రెండు సంవత్సరాల జైలు 1000/- చొప్పున జరిమాన విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరఫున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.కృష్ణ కిషోర్ గారు, సి.యమ్.ఎస్. ఇన్స్పెక్టర్ సత్య శ్రీనివాస్ , వన్ టౌన్ ఇన్స్పెక్టర్ మరియు సి.యమ్.ఎస్. సిబ్బంది పర్యవేక్షణలో నలుగురు సాక్షులను విచారించడం జరిగింది.